ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -137 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం 30 ఆగస్టు 2025




# జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

## రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

### జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్

న్యూఢిల్లీ, **ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ.1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులుమిగతాది 2లో...

# వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం

## విశాఖలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో చంద్రబాబు

**మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!: చంద్రబాబునాయుడు**

**అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన**



విశాఖ **ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. మిగతాది 2లో...

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం



**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

విశాఖ **ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...






# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

## : టోక్యోలో మోదీ

2లో.

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

## అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

## విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,**ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

# ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా



2లో.


అమృతమూర్తి వర్ధంతి





కీ.శే.శ్రీమతి పల్లె ఉమా గారు

కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు ,మరి ముఖ్యంగా అన్ని విధాలుగా అండగా నిలిచే టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ,పల్లె అభిమానులకు ,ప్రభుత్వ అధికారులకు పల్లె కుటుంబం తరపున మా ప్రత్యేక ఆహ్వానం .

మానవతా మూర్తి శ్రీ పల్లె ఉమా గారి వర్ధంతి కార్యక్రమానికి తరలిరండి..

ప్రజల మనిషి పల్లె రఘునాథ రెడ్డి గారి సతీమణి కీ.శే.శ్రీమతి పల్లె ఉమా గారి 7వ వర్ధంతి సందర్భంగా తేదీ: 30-ఆగస్టు-2025 శనివారం నాడు ఉదయం 11 గంటలకు అనంతపురంలోని మాజీ మంత్రి వర్యులు శ్రీ పల్లెరఘునాథ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో శ్రీమతి పల్లె ఉమా గారి ఘాట్ వద్ద జరుగు వర్ధంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు తరలి వచ్చి ఘన నివాళులు అర్పించవలసిందిగా కోరుచున్నాము.

## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

### : టోక్యోలో మోదీ

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.

సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

# వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు**

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు.

అలాగే ఆహారం, పానీయాల రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఆహార శుద్ధి సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు**

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు.

పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు జరిగాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

(మొదటి పేజి తరువాయి)

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



విశాఖ **ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్...

మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు.

పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**



హైదరాబాద్**ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

# ఆగని వానలు

తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

## జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు

వివేకా కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని, ఆమెకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పనితీరుపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సీబీఐ అనేది మోదీ చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. నిజంగా సీబీఐ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఈపాటికే దోషులకు శిక్ష పడేది" అని అన్నారు. హత్య జరిగినప్పుడు సంఘటనా స్థలంలో అవినాశ్ రెడ్డి ఉన్నారని చెప్పడానికి గూగుల్ మ్యాప్ లొకేషన్లతో సహా బలమైన ఆధారాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్ని సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, అవినాశ్ రెడ్డిని కాపాడటానికే దర్యాప్తును నీరుగారుస్తున్నారని ఆమె ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని సునీత చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని షర్మిల పేర్కొన్నారు.

## తాడిపత్రికి వెళ్లేందుకు తొలగిన అడ్డంకులు.. పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

వైసీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. తాడిపత్రిలోకి ప్రవేశించేందుకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంలో గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.

వివరాల్లోకి వెళితే, తనను తాడిపత్రిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయన వాదనలతో ఏకీభవించింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, పి. సుధాకర్ రెడ్డి, అల్లంకి రమేశ్ వాదనలు వినిపించారు. రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ పెద్దారెడ్డిని సొంత నియోజకవర్గానికి దూరం చేస్తోందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మిమ్మల్ని మీ నియోజకవర్గంలోకి వెళ్లకుండా ఎవరు ఆపగలరు?" అని ప్రశ్నించింది. భద్రత విషయంలో ఆందోళన ఉంటే, అవసరమైతే ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. అంతేకాకుండా, కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే సమయంలో ఆయనకు తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. పోలీసు భద్రతకు అయ్యే ఖర్చులను తామే భరిస్తామని పెద్దారెడ్డి తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలపడంతో ధర్మాసనం అంగీకరించింది. తాజా ఉత్తర్వులతో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో పర్యటించేందుకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయినట్లయింది.

# మాతృభాషా దినోత్సవం





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 29,(ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**ఓర్వకల్లు మండలం శుక్రవారం నాడు మాతృభాషాదినోత్సవ సందర్భంగా నన్నూరు జిల్లా ఉన్నత పాఠశాల లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని శ్యామలమ్మ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి, ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలంకరణ చేయడమైనది, తెలుగు ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు ఇందిరా ప్రియదర్శిని, రామకృష్ణ రాజీవ కుమారి, మద్దిలేటి ,గిడుగు రామ్మూర్తి, వారి జీవిత విశేషాలను తెలియజేస్తూ వారు భాషా సేవకు చేసిన కృషిని వివరించడం మైనది క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జీవిత విశేషాలను గురించి పలు వ్యక్తులు వివరించారు తెలుగు ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు భాష పరిణామ క్రమం విశిష్టతను గురించి వివరంగా తెలియజేశారు, రామకృష్ణ తెలుగు భాష లోని పద్యాలను పాడుతూ అలరించారు, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ మద్దిలేటి క్రీడా దినోత్సవం గురించి మాట్లాడుతూ 2025 యొక్క థీమ్ శాంతియుత సమ్మిళత సమాజాలను సామరస్యాన్ని తీసుకు రావడం అని తద్వారా ప్రజలను ఏకంగా మార్చడం శాంతియుత సమాజాల నిర్మాణంలో క్రీడాల పాత్ర విరిగిపోతుందని తెలిపారు, కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సంస్కృతంగా కార్యక్రమాలు నిర్వహించడ మైనది ఈ కార్యక్రమంలో సుధారాణి, సుదన్, వెంకటేశ్వర్లు హన్నాసైమన్ తదితర ఉపాధ్యాయ బృందం బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది

# సైబర్ క్రైమ్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 29, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓర్వకల్లులో సైబర్ క్రైమ్ నేరాలు మత్తు పదార్థాలు దుష్పటిరిణామాలు మొదలగు అంశాలపై జిల్లా సంక్షేమ శాఖ,,, సెట్కూరుఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం అయినది,

ఈ సందర్భంగా సెంటర్ సీఈఓ డా,కె, వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచం నిరంతరం కొత్త టెక్నాలజీతో పనిచేస్తే స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నేట్, వాట్స్ అప్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్ మొదలగు సోషల్ మీడియా మొదలగునవి మన దైనందిన కార్యక్రమంలో భాగం అనునవి సాధారణం అయిపోయాయని అలాగే ఫోన్ నెంబర్లను బ్యాంకు ఖాతాలకు అనుసంధానంగా చేసుకొని ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు లావాదేవీలు గచేస్తూ ప్రతి ఒక్కరు సైబర్ ప్రపంచంలో జీవిస్తున్నామన్నారు, ఈ డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి కొంతమంది సైబర్ నేరాలకు పాల్పడుతూ బ్యాంకు కె,వై, సిల పేరుతో ఫోన్లు చేసి బ్యాంకు అధికారులుగా ఫోన్లు చేయడం బ్యాంకు ఖాతాలలో నగదును తస్కరించడం బ్యాంకు కె, వై,సి గడువు ముగిసింది అప్ డేట్ చూసుకోవడానికి లింకును క్లిక్ చేయండి అని నకిలీ యస్ ,యం, యస్ లు,



ఈమెయిల్ లు పంపడం జరుగుతుంది కాబట్టి తెలియని ఫోన్ నంబర్లను లిఫ్ట్ చేయడం కానీ వాటి నుంచి వచ్చిన లింకులను క్లిక్ చేయరాదని అన్నారు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాలో అమ్మాయిలు మహిళలను పరిచయాలు పెంచుకొని వారి వ్యక్తిగత వివరాలను సేకరించడం చిత్రాలను విడియోలను మార్ఫింగ్ చేసి వాటిని బహిర్గతంగా చేస్తామని బ్లాక్ మెయిల్ చేసి నగదు వసూలు చేయడం, శారీరకంగా లొంగ తీసుకోవడం డ్రగ్స్ రవాణా మొదలగు సాంఘిక కార్య కలాపాలకు వాహకులుగా మార్చుకొనడం జరుగుతుందని అనుమానాస్పద ఫోన్లు వచ్చిన, నకిలీ యాస్, యం, యస్ లు ఈమెయిల్ లు ఇచ్చిన భయపడకుండా ప్రభుత్వం




ప్రత్యేకంగా ఏర్పాటు సైబర్ క్రైమ్ నేరాలే హెల్ప్ లైన్ 1930 నేషనల్ పోలీస్ హెల్ప్ లైన్ 112 కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు, ఓర్వకల్లు ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈమధ్య కొత్తగా సైబర్ అరెస్ట్ అంటే సైబర్ క్రైమ్ పోలీసులు అధికారిగా కూడా ఫోన్లు చేసి మీ కుటుంబ సభ్యులు డ్రగ్స్ తో దుర్గారావ్ అని భయపెట్టి నగదు వసూలు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు, కాబట్టి ఆలోచించి సందర్భ సందర్భానుచితంగా పెద్దలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గురువయ్య శెట్టి, కళాశాల అధ్యాపకులు, సెట్కూరుసిబ్బంది శ్ర కళా, సందీప్ మొదలగు వారు పాల్గొన్నారు

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్

**అనంతపురము కలెక్టరేట్, ఆగస్ట్ 29:,(రిపబ్లిక్ న్యూస్ ):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఐఏఎస్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఆగస్టు 31, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే సెప్టెంబర్1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఎ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కుప్పంకి గుడ్ న్యూస్...
# ఐఫోన్ విడిభాగాల తయారీ.



**శాంతిపురం ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం ను గొప్పగా అభివృద్ధి పదంలో నడిపించడానికి అహర్నిశలు పాటుపడుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వరీలు చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ప్రయత్నంలో ఇది ఒక గొప్పది .కుప్పంలోని యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా నిరుద్యోగ రాసిన తగ్గించడం కోసం ఆయన చేసిన కృషిలో ఇదొక గొప్పది ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు మరో సంస్థ ముందుకు వచ్చింది. అల్యూమినీయం తయారీలో మంచి పేరున్న హిందాల్కో సంస్థ.. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో ఓ భారీ ప్రాజెక్టును నిర్మించనుంది. దాదాపు రూ.586 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ అల్యూమినియం ఎక్స్ట్రూషన్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్లో తయారయ్యే అల్యూమినియం భాగాలు, ఐఫోన్ స్మార్ట్ఫోన్లకు ఛాసిస్, ఎన్క్లోజర్ తయారీలో ముడి పదార్థాలుగా ఉపయోగించనున్నారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనకు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు - %ూఖూదీ% ఆమోదం తెలపనుంది. ఈ పెట్టుబడి ఏపీ చరిత్రలో కీలకం కానుంది. ఏపీని ఆపిల్ గ్లోబల్ సప్లై చైన్లో భాగం చేయనుంది. కుప్పం భౌగోళికంగా చాలా వ్యూహాత్మకమైన ప్రాంతం. బెంగళూరు నుంచి కేవలం 120 కిలోమీటర్ల దూరంలో ఉండడం కుప్పంకు ప్లస్ పాయింట్. ఇక చెన్నై నుంచి కుప్పం మధ్య దూరం 200 కిలోమీటర్లు మాత్రమే. ఈ రెండు నగరాల మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునే వెసులుబాటు ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారికి ఉంటుంది. ప్రతిరోజు అనేకమంది పక్క రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళుతున్న తరుణంలో ఈ శుభవార్త విన్న ప్రతి ఒక్కరూ కుప్పం ప్రజలు చంద్రబాబు నాయుడు గారికి కుప్పం ప్రజలు ప్రతి ఒక్కరూ రుణపడి ఉన్నామని అతనిని కొనియాడారుఅన్ని సవ్యంగా జరిగితే హిందాల్కో ప్రాజెక్టు 2027 నాటికి పూర్తవుతుందని చెప్తున్నారు అధికారులు. దాదాపు ప్రత్యక్షంగా 1000




మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెబుతున్నారు. %ూూ% ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 2025-30 కింద ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. దీంతో ఈ సంస్థకు సబ్సిడీ కింద ల్యాండ్, ఇతర ప్రోత్సాహకాలు అందిచనున్నారు. హిందాల్కో పెట్టుబడి ఆంధ్రప్రదేశ్లో గ్లోబల్ స్మార్ట్ఫోన్ తయారీ రంగంలో కీలకంగా మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐఫోన్ తయారీలో ఉపయోగించే చాసిస్, భాగాలు, పీసీబీలు ఇండియాలోనే తయారు కావడం వలన, భారతదేశం మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి మరింత దగ్గర కానుంది.

# గుత్తి పెన్షన ర్స్ భవనంలో గిడుగు వెంకట రామ మూర్తి 162వ జయంతి

**గుత్తి ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**




అనంతపురం జిల్లా గుత్తి పెన్షన ర్ల భవనంలో పెన్షన ర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామ మూర్తి 162వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మొదట గిడుగు వెంకట రామ మూర్తి చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి నివాళులర్పించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ మాట్లాడుతూ గిడుగు వెంకట రామ మూర్తి జయంతి ని ఆగస్టు 29ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటారు. గిడుగు రామ మూర్తి తెలుగు వాడుక భాషా ఉద్యమ పితా మహుడు.గ్రాంధిక భాష లో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలో కి తీసుకు వచ్చి ,నిత్య వ్యవహారం లోని భాషలో ఉన్న అందాన్ని ,వీలును తెలియ జెప్పిన మహనీయుడు. ఈయన వ్యవహారిక భా షోద్యమానికి మూలపురుషుడు. బహు భాషా శాస్త్ర వేత్త, చరిత్ర కారుడు,సంఘ సంస్కర్త, హేతువాది. ఈయన శ్రీకాకుళానికి ఉత్తరాన ఇరవై మైళ్ళ దూరంలో ముఖ లింగేశ్వర క్షేత్రం దగ్గరవున్న పర్వతాలపేట అనే గ్రామంలో 29.08.1863లో జన్మించారు. ఈయనకు ఇతర పేర్లు రావ్ సాహెబ్,కళా ప్రపూర్ణ అని కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్,షైక్షా వళి,నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి, నరసింహులు మొదలగువారు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీమతి బి ఎస్ లత సామాజిక వైద్యశాలను సందర్శించారు.




**మెట్ పల్లి:- ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్.**ఈ రోజు అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీమతి బి ఎస్ లత సామాజిక వైద్యశాలను సందర్శించి హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు కిచెన్ రూమ్ సందర్శించి ఈరోజు చేస్తున్న వంటలను పరిశీలించారు మరియు నూతనంగా కట్టుచున్న సామాజిక వైద్యశాలను సందర్శించి పనులు ఎంతవరకు వచ్చినవని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎన్ శ్రీనివాస్ డాక్టర్ అమరేశ్వర్ మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ విష్ణు ముజీబ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రామంలో జరిగిన గణేష్ ఉత్సవాల్లో పాల్గొని, సహకారం అందించిన టిడిపి యువ నాయకుడు సమాజ సేవకుడు పి.హుస్సేన్ భాష

**పాములపాడు ఆగస్టు 29 రిపబ్లిక్ న్యూస్:-**





పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో గణేష్ ఉత్సవాలలో టిడిపి యువ నాయకుడు %ు% సమాజ సేవకుడు-పి.హుస్సేన్ భాష వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి, హిందూ - ముస్లిం భాయ్ భాయ్ అని ఉత్సవాల్లో పాల్గొని, తన వంతు సహకారం అందించి భక్తులతో కలిసి వినాయకుడిని దర్శించుకున్నారు. అందరికీ పేరుపేరునా వినాయక చవితి మరియు నిమజ్జనం శుభాకాంక్షలు తెలిపారు. ఈ రుద్రవరం గ్రామ పెద్దలు నరేష్ శెట్టి, బుడ్డన్న గౌడ్, వేణుగోపాల్, మహేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్-జాలా.కృష్ణుడు, రమణారెడ్డి, మల్లికార్జున, శివ శివాలయం ధర్మకర్తలు, లచ్చ గౌడ్, జాలసురేష్, వినాయక కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో 3 వ రోజు కొనసాగుతున్న వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు .

**ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు.**

**జిల్లా ప్రజలు ఇదే స్ఫూర్తిని 5 వ రోజు, 9 వ రోజు జరిగే నిమజ్జన ఉత్సవాలలో కొనసాగించాలి.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**




జిల్లాలో 3 వ రోజు వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి .

ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 2,757 విగ్రహాలు ( ఆయా సబ్ డివిజన్ లలో కర్నూల్ 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170) నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించామన్నారు. నిమజ్జనం ప్రాంతాలకు చిన్నపిల్లలు, వృద్ధులను దూరంగా ఉంచే విధంగా గణేష్ ఉత్సవ నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాలలలో , వినాయక విగ్రహాలు తరలించే సమయంలో వర్షం కురిస్తే విద్యుత్తు తీగల దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే స్థానిక పోలీసుస్టేషన్ లో గాని డయల్ 100 లేదా డయల్ 112 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

# పాములపాడు, కొత్తపల్లి మండలాల గ్రామాలకు వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన గొప్ప దాత

## నిత్య సమాజ సేవకుడు కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల.ఆనంద్ కుమార్

**పాములపాడు ఆగస్టు 29 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు, కొత్తపల్లి మండలాలలోని, గ్రామాలలో గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించిన కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల.ఆనంద్ కుమార్ నిత్య ప్రజాసేవకుడిగా నిలుస్తున్నారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి నడిపించే గొప్ప వ్యక్తి, ఈసారి కొత్తపల్లి మండలంలోని గుమ్మడాపురం, శివపురం, చెంచు గిరిజన గూడ్యాలలో, పాములపాడు మండలంలోని, పాములపాడు, కృష్ణానగర్, చెలిమిల్ల, వేంపెంట, కే.బానకచర్ల, పెంచికల పల్లె గ్రామాలలో ఏకంగా ఒక్కొక్క విగ్రహం 20,000/- విలువ చేసే, 10 గణేశ్ విగ్రహాలను కొనివ్వడం జరిగింది. దీనితో రెండు మండలాలలోని అన్ని గ్రామాల ప్రజలు కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల. ఆనంద్ కుమార్ కు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.ఈ సందర్భంగా నిత్య సమాజ సేవకుడు %ు% అందరివాడు కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ %-% "సమాజానికి ఉపయోగపడే ప్రతి పని ప్రజాసేవే అని అన్నారు. పండుగలు, ఉత్సవాలు, సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొని, కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలందరికీ



అభిమానాలు పొందడం, చాలా ఆనందంగా, ఉత్సాహంగా ఉందని తెలిపారు.

ఆయన సేవా తత్వాన్ని అభినందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు మండలాలలో ప్రజలు కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల.ఆనంద్ కుమార్ కు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానాలు చేశారు. శుక్రవారం



పాములపాడు మండలం పరిధిలోని, అన్ని గ్రామాల్లో జరిగిన వినాయక విగ్రహాల నిమజ్జనం వేడుకల్లో పాల్గొనడంజరిగింది. ఆయన వెంట కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ యువ సైన్యం గట్టు.శంకర్ గౌడ్, ఎల్లగౌడ్, వినోద్ కుమార్,మల్లయ్యా, రమేష్,దినేష్,మేకల సుధాకర్, అంకన్న, రామకృష్ణ, రవి, శంకర్ గౌడ్, వేల్పుల రాజేష్, మురళీమోహన్ గౌడ్, మణికుమార్, స్వాములు, తదితరులు ఉన్నారు.

# కోఆర్డినేటర్ తీరుపై ఏపీసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా సీరియస్

**కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిలాను కలిసిన జిల్లా నాయకులు**

**విమర్శలు మాని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు**

**పార్టీ పదవుల నుండి తొలగించాలని వై.ఎస్.షర్మిలాని కలసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు**





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు వై.మధు సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, గుంతకల్లు నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డిని విజయవాడ ఆంధ్ర రత్న భవన్ నందు కలసి గుంతకల్లు నియోజక వర్గం కో ఆర్డినేటర్ కావలి ప్రభాకర్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఇటీవల గుంతకల్లు నియోజక వర్గం కో ఆర్డినేటర్ కావలి ప్రభాకర్ మరియు గుంతకల్లు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ టౌన్ అధ్యక్షుడు మహబూబ్ భాష లు వరుసగా మూడు ప్రెస్ మీట్ లు నిర్వహించి డిసిసి అధ్యక్షుడు వై.మధు సుధన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన వీడియో, పేపర్ క్లిప్పింగ్ లు అన్ని జతచేసి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి ఫిర్యాదు అందజేయడం జరిగింది. అలాంటి వారి పై పార్టీ పరంగా క్రమ శిక్షణ చర్యలు చేపడుతూ వారి పదవుల నుండి తొలగించాలని నాయకులు కోరడంతో దానికి ఏపీసీసీ అధ్యక్షురాలు సానుకూలం స్పందించి అనంతపురం డిసిసి అధ్యక్షుడు పై అనుచిత వ్యాఖ్యలను చేసిన వారి పై పార్టీ పరంగా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నబీ రసూల్, పఠాన్ ఖాదర్ వలి ఖాన్, గుంతకల్లు టౌన్ అధ్యక్షులు మహేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాన్, మండల అధ్యక్షుడు నరసన్న, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రామచంద్ర, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గోపాల్, వలి, క్రిస్టప్ప, ఇమ్రాన్, గోపి, మస్తానయ్య, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2 కోట్లు స్పెషల్ గ్రాంట్ మంజూరు

**డిఎంఎఫ్ నిధుల ద్వారా అదనంగా రూ.6.75 కోట్లు**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి నారాయణ**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణకు,జిల్లా కలెక్టర్ చేతన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు**





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభ్యర్థన మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందించి పుట్టపర్తి మున్సిపాలిటీకి అభివృద్ధికి స్పెషల్ గ్రాంట్ కింద రూ. 2 కోట్లు మంజూరు చేశారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో త్రాగునీటి సరఫరాకు రోడ్ల నిర్మాణానికి కాలువ నిర్మాణానికి వీధిలైట్లు పార్కుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక శాఖ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి పడమర వైపు రోడ్డు నిర్మాణానికి , పుట్టపర్తి ఎయిర్పోర్ట్ రోడ్డు నుంచి కమ్మవారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు, పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న రోడ్డు నుంచి బ్రాహ్మణపల్లి బీడుపల్లి రోడ్ ,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రోడ్ వరకు రహదారి నిర్మాణానికి మొత్తం రూ. 6కోట్లు డిస్టిక్ మినరల్ ఫండ్ కింద మంజూరైనట్టు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ చేతన్ గారి సహకారంతో డిఎంఎఫ్ నిధుల ద్వారా 75 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి తెలిపారు. ఈ నిధుల మంజూరుకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుక,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు , జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ , మరియు ముఖ్యంగా ఈ నిధుల విడుదలకు అన్ని విధాలుగా సహకారం అందించి త్వరగా నిధులు విడుదల చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ , జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా టాప్ - 6 లో ఉండాలి

**అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి**

**అన్ని చెరువులకు నీరందించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలి**

**అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**





**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29,(రిపబ్లిక్ న్యూస్):** అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, ఇతర అంశాల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ -6 లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపాలిటీలలో శానిటేషన్, ఇరిగేషన్, ఐసిడిఎస్, యూరియా, విద్యుత్ శాఖ, ఏపీఐఐసి భూ సమస్యలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల అమలులో రాష్ట్రంలో అనంతపురం జిల్లా 4వ స్థానంలో నిలవడం పట్ల మున్సిపల్ కమిషనర్లకు అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాణ్యత మరింత పెంచాలన్నారు. సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మున్సిపల్ సేవల పరిధిలో రోజు ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా, మీ పరిధిలో చెత్తకుప్పలను 24 గంటలలోపు తొలగిస్తున్నారా లేదా, మున్సిపాలిటీలో డ్రైనేజీలు పరిశుభ్రం చేస్తున్నారా అన్న అంశాలకు సంబంధించి మరింత పురోగతి చూపించాలని, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్లు పరిశీలన చేయాలన్నారు. రోజు ఇంటి నుంచి చెత్త సేకరించాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ అంశంలో జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా పనిచేయాలన్నారు. ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 304 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా, ప్రతి చెరువులకు నీరు నింపేలా, భూగర్భజలం పెంచేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. వచ్చే వారం రోజుల్లో 50 చెరువులకు నీరు నింపేలా చూడాలని మైనర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని దానిని కొనసాగించాలని, రైతు సేవ కేంద్రాలు, డిసిఎంఎస్ లలో అవసరమైన చోట ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేట్ చోట ఎరువుల అమ్మకాలపై విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు మానిటర్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకాలను రికార్డ్ చేస్తున్నారా లేదా అనేది చూడాలని, ఎక్కడైనా ఎరువుల నిల్వ అయిపోతే వెంటనే తెలియజేయాలన్నారు. ఒక హెక్టార్ కు ఎంత ఎరువులు కావాలి అనేది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ తోపాటు తాము కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరుగుతుందని, అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 21 సబ్ స్టేషన్ లో ఉండగా, వాటి చుట్టూ భూమి తీసుకుని సోలార్ ప్లాంట్లు పెట్టి గ్రీన్ ఎనర్జీని జనరేట్ చేయడం కోసం పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499.5 ఎకరాలకు సంబంధించిన భూమి అవసరమవుతుందని, ఇందుకు సంబంధించి ప్రైవేట్ భూమిని రైతుల దగ్గర కొంటామని కంపెనీ వారు చెబుతున్నారని, ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో తాము కూడా ఒక సబ్ స్టేషన్ తనిఖీ చేయడం జరుగుతుందని, ఆర్డీఓలు కూడా వారి పరిధిలో సబ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, వారం రోజుల్లోపు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీఎస్పీసీఎల్ పరిధిలో అల్ట్రా మెగా సోలార్ పార్క్ కోసం అవసరమైన భూమిని సేకరించాలన్నారు. గుంతకల్లు, సింగనమల, రాయదుర్గం నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ఒక్కోచోట 50 ఎకరాల భూమిని గుర్తించాలని తహసీల్దారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# హంసపై కొలువైన గణనాథుడు

**మూడవరోజు గణపతి వద్ద విశేష పూజలు - దాసరి నాగరాజు కనగానపల్లి**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 27,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని జీసస్ నగర్ లో ఐ ఐ ఎఫ్ ఎల్ గోల్డ్ లోన్ ఎదురుగా ఉన్న మార్గం చివరన శుక్రవారం దాసరి నాగరాజు కనగానపల్లి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాసరి నాగరాజు కనగానపల్లి తన కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామికి తొలి పూజలు నిర్వహించారు. మిత్రులు రామంజి, ఉప్పరపల్లి చందు తోపాటు రామ్మోహన్ దంపతులు, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. ప్రతి వార్షిక గణపతి ఉత్సవాన్ని పర్యావరణ పరిరక్షణ వైపు దృష్టి సారించి "హంస గణపతి"ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు కనగానపల్లి మాట్లాడుతూ ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం జిల్లా ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు భగవంతుడు కలిగించాలని కోరుకున్నారు. మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కీ శే పల్లె ఉమా 7 వ వర్థంతి

**వర్థంతి సందర్భంగా భారీగా ఏర్పాట్లు**

**ఉమా వర్థంతికి భారీగా తరలిరానున్న అభిమానులు**

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 29,(రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి సతీమణి కీ శే పల్లె ఉమా 7 వ వర్థంతినీ శనివారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉమా వర్థంతి సందర్భంగా రాప్తాడు మండలం ప్రసన్న పల్లి సమీపంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పల్లె ఉమా ఘాటు వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. పల్లె ఉమా వర్థంతి వేడుకలకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు భారీగా తరలిరానున్నారు. ఉమా వర్థంతి సందర్భంగా శుక్రవారం ప్రసన్నాయన పల్లి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో భోజన ఏర్పాట్లు, రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు , పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుబ్బారావు , మన్మధేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, వైభవ్ , ఎమ్మెల్యే ముద్దుపాటి లక్ష్మీనారాయణ , పీవీ కేకే డిగ్రీ కళాశాల రమణ , భాషా, కళాశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29**

వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకొని స్థానిక హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గిడుగు వారి చిత్రపటానికి పాఠశాల యాజమాన్య సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయులు నివాళులర్పించారు.

విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల వ్యవస్థాపకులు హఫీజ్ మాట్లాడుతూ కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా మార్చిన ఘనత గిడుగు రామ్మూర్తి గారిదని తెలిపారు. వ్యావహారిక భాషోద్యమంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని, మరపురానిదని గిడుగు వారి సేవలను కొనియాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష అవసరమేనని, కానీ ఆంధ్ర భాషను మరవకూడదన్నారు. తెలుగువాడిగా పుట్టినందుకు ఎంతో గర్విస్తున్నానని పేర్కొన్నారు. మాతృభాష మాతృభూమితో సమానమని, తెలుగు భాష గొప్పతనాన్ని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సైతం మెచ్చుకున్నారని ప్రిన్సిపాల్ షబ్బీర్ పేర్కొన్నారు.

తెలుగు భాష గొప్పతనం గురించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పద్యాలు, పాటలు, ఉపన్యాసాల రూపంలో వివరించారు.

అలాగే క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు పలు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఫీక్, వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహన్, తెలుగు భాషోపాధ్యాయులు శబరినాథ్, గణేష్, నేత్రావతి, రుక్మిణి తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనం చేపట్టండి

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్**

**నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):** అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా... అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాచానపల్లి మరియు పంపనూరు సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. గణేష్ ప్రతిమలను కాలువ నీటిలో నిమజ్జనం చేయడాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి ఘటనలకు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా... నిమజ్జనం ప్రాంతాలలో వృద్ధులు, పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రక్రియకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బారికేడ్లు ఏర్పాటు చేయడం తో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ రహదారి గుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ తోపాటు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్ , పీఎస్సై సాయి తదితరులు ఉన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
శనివారం 30 ఆగస్టు 2025

# రాయికల్ మండలంలో భారీ వర్షం వల్ల నాలుగు కల్వర్టులు తెగిపోయాయి

## = రాయికల్ తాసిల్దార్ నాగార్జున వెల్లడి



**రాయికల్ పట్టణం ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలో పలు కల్వర్టులు తెగిపోయాయని రాయికల్ మండల తాసిల్దార్ నాగార్జున తెలిపారు రాయికల్ మండలంలో మూటపెల్లి కొత్త పేట ధర్మాజీపేట తండా చింతలూరు బోర్నాపల్లి మధ్యలో ఉన్న నాలుగు కలవట్లు తెగిపోయాయని అలాగే రామాజీపేటలో ఒక ఇల్లు కూలిపోయిందని అన్ని ప్రాంతాల్లో సందర్శించామని నాగార్జున అన్నారు లోతట్టు ప్రాంతాల్లో జలమయము మాట వాస్తవమేనని దాదాపు రాయికల్ మండలంలో మూడు గంటలు వర్షం ఎడతెరిపి లేకుండా పడ్డదని సాయంత్రం వరకు అన్నీ మామూలు స్థితి కి వచ్చాయని గ్రామాల వారిగా జగిత్యాల నిర్మల్ రాయికల్ కోరుట్ల రాయికల్ జగిత్యాల్ బస్సు యధావిధిగా తిరిగాయని ఏలాంటి ప్రాణానష్టం జరగలేదని తెలిపారుభూభారతిలో సాదా బహినామాలపై మాకు ప్రభుత్వం నుండి ఏలాంటి ఉత్తర్వులు రాలేదని భూభారతి సమస్యలు జాప్యము జరుగుతున్న మాట వాస్తవమేనని పూర్తిగా పరిశీలించిన తర్వాతనే సక్రమంగా జరుపుతున్నామని రాయికల్ మండలంలో తాసిల్కార్యాలయం గిరిదావార్లు ఇద్దరే ఉన్నారని అందువల్ల జాప్యాము జరుగుతున్నాయని నాగార్జున అన్నారు

# చేయూత పింఛన్ల పెంపుపై మహాగర్జన



**రాయికల్ పట్టణం. ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్)**
సెప్టెంబర్ 1న జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో చేయూత పింఛన్దారుల మహా గర్జన సన్నాహక సదస్సు జరగనుంది, ఈ సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం రోజున రాయికల్ శివాజీ గార్డెన్ లో మధ్యాహ్నం రెండు గంటలకు రాయికల్ మండల మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దివ్యాంగులు మరియు చేయూత పింఛన్దారులు మహిళలు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు నేత కార్మికులు గీతా కార్మికులు చేయూత పెన్షన్ దారులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటూ రాయికల్ మండలం అధ్యక్షుడు సామల్ల ప్రసాద్. ఉపాధ్యక్షుడు పసుల గంగాధర్, కార్యదర్శి చెంగలి మహేష్ మరియు లోకేని గంగారం పల్లికొండ సుధాకర్ సురకంటి రాజిరెడ్డి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నారు

# 69 వేలకు వినాయకుడు లడ్డు ప్రసాదం వేలంపాటలో దక్కించుకున్న జక్కలచెరువు ప్రతాప్.



**గుత్తి ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలంలోని జక్కలచెరువు గ్రామం నందు వినాయక చవితి పండుగ లో భాగంగా లడ్డు ప్రసాదం వేలంపాటలో అత్యధికంగా 69 వేలకు గుత్తి వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ తక్కించుకున్నారు. అనంతరం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ను శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ పర్వదినాన్ని గుత్తి మండలంలోని రైతులు,ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం వలన వారికి పాడిపంటలు, ఆయుఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లుదురని ఆ వరసిద్ధి వినాయకుని మనసారా కోరుకుంటున్నానని తెలియజేశారు. జక్కుల చెరువు గ్రామం నందు శుక్రవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరు వినాయక నిమజ్జనంలో పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం నిర్వహించాలని వారు తెలియజేశారు.

# ఆర్యవైశ్య సంఘం ఫంక్షన్ హాల్ పెండింగ్ మున్సిపల్ టాక్స్ చెల్లింపు.



**గుత్తి ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మున్సిపాలిటీ పన్ను వసూలు లో భాగంగా శుక్రవారం ఆర్య వైశ్య సంఘం వారు మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రకటన పిలుపు మేరకు పన్ను వసూలు తమ సంఘానికి చెందిన ఫంక్షన్ హాల్పై పెండింగ్లో ఉన్న మున్సిపల్ టాక్స్ బకాయిలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాకం శ్రీకాంత్, కార్యదర్శి కలుగొట్ల కిషోర్ మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా చేతులకు చెక్కు రూపంలో మొత్తం రూ.1,39,392/- బకాయి టాక్స్ను చెల్లించారు.ఈ సందర్భంగా కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ ప్రజలు సమయానికి తమ మున్సిపల్ టాక్స్ను చెల్లిస్తే పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల రూపకల్పన మరింత వేగవంతం అవుతాయి అని వారు పేర్కొన్నారు.గుత్తి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.కావున పట్టణ ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ ప్రకటన ద్వారా కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు.

# కృష్ణా జిల్లాకు “వంగవీటి రంగా “పేరును ప్రతిపాదించండి

## ప్రభుత్వానికి అరిగెల మనోహర్ విజ్ఞప్తి



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):**
కృష్ణా జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల ఆరాధ్య దైవం అటువంటి దివంగత నేత వంగవీటి మోహన రంగా పోరాటం చేస్తూ ప్రాణత్యాగం చేశారు.వంగవీటి రంగా పేరును కృష్ణా జిల్లాకు ప్రతిపాదించాలని, రాష్ట్ర బలిజ కాపు నేత, మన అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అరిగెల మనోహర్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా పార్టీలకు, కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరచిపోలేమన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, మైనారిటీ వర్గాలను ఆయన అక్కున చేర్చుకున్నాడన్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాలలో ఆయన పేరు ప్రఖ్యాతలను పెంచిందన్నారు. ఆయనపై ఎనలేని అభిమానాన్ని ప్రజలు కూడగట్టుకున్నారన్నారు. ప్రజల అభిమానాలను చూరగొన్న ప్రజా నాయకుడైన వంగవీటి రంగా పేరును కృష్ణా జిల్లాకు ప్రతిపాదించాలని ఆయన కోరారు. ముఖ్యంగా వంగవీటి రంగా పేరును కృష్ణాజిల్లాకు ప్రతిపాదించడంతో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని తెలియజేశారు. వంగవీటి రంగా రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించాడన్నారు. భూమిలేని వారికి భూ పంపిణీ చేశారని, అణగారిన వర్గాల కోసం కృషి చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారాలోకేష్ లను ఆయన కోరారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్న ప్రభుత్వం

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో గిరిజన సంక్షేమంపై సమీక్ష సమావేశం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
గిరిజన ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షిని తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా లోని ఆయా మండలాల వారిగా విద్యా,వైద్యం, విద్యుత్, రోడ్లు,మంచినీటి వసతి,డ్రైనేజ్ మొదలైన పనులను అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించారు.గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసందానం లేని రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణము, పాఠశాలలలో తరగతి గదులు, వంట గది మరియు మరుగుదొడ్ల నిర్మాణము,అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము,కమ్యూనిటి భవనములు,మహిళాశక్తి భవనములు,విద్యుత్,వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు,పశువైద్య శాలల నిర్మాణము,లైబ్రరీలు,బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81.00 కోట్లు అంచనాలను సమీక్షించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అంశాల వారిగా అభివృద్ధి పనులకు కాలసిన నిధులను మంజూరికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తప్పకుండా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అదనంగా మెరుగైన సదుపాయాల కోసం కావలసిన ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు, జిల్లా వైద్యాధికారి లతోపాటు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నా నాయక్ లోంకతాండ కాంజిపూర్ తాండలకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**వివిధ మండలాల్లో వివిధ గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు చేపట్టలి -పాలకులు మారిన ప్రజల సమస్యలు మారడం లేదు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30రిపబ్లిక్ న్యూస్లి**
విధ మండలల్లో వివిధ గ్రామాలు బస్తి బాట సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతి గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి యన్,రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల బస్తి బాట సర్వేలు చేయాలని నిర్ణయించడంతో సర్వేలు చేయడం జరిగింది సర్వేల మాదిరిగా వచ్చిన సమస్యలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సువర్ణ థియేటర్ రోడ్డులో నీళ్ళు ఎక్కువ ఆగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే సేవలాల్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు మంగల్ పేట్ నుండి రాజీవ్ చౌక్ వరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించడంతో నాలుగుసార్లు కంకర వేస్తున్నారు తప్ప పర్మినెంట్ సొల్యూషన్ డాంబర్ లిక్విడ్ వెయ్యకుండా నామమాత్రం కంకర వేయడంతో చిన్నపాటి వర్షం పడి గుంతల మాయమవుతుంది అన్ని దీంతో సమస్య పరిష్కారం కావట్లేదని దీంతో నిధులు దుర్వినియోగం అవుతున్న పరిస్థితిని అన్నారు అలాగే మనూరు మండలం ఎల్గోయి అతి మేలా ఎంజి ఒక్కరైణి వెళ్లే రహదారి మరియు నాగలిగిద్ద మండలం ముక్టపూర్ నుండి నాలుగిద్ద మండలం వరకు అలాగే శిఖర ఖానా, కారం ముంగి, మొరిగి, వంతెన నిర్మించకపోవడం ఇతర తండాలకు సంబంధించి రవాణా రోడ్డు బాగా లేకపోవడంతో గ్రామాల నుండి మండలానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు సంఘం చీమలపాడు గ్రామాల రోడ్లు నల్ల వాగు వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అక్కడ ప్రజ ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు అలాగే కంగ్టి మండలం భీమ్రా విలేజ్ బ్రిద్య నిర్మాణ పనులు వేగవంతం చేయకపోవడంతో మండలానికి వచ్చే వివిధ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు బ్రిడ్జి అయ్యేవరకు మోరం కంకర వెయ్యాలని అధికారులకు సూచించారు దీంతోపాటు నాగల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండకు రోడ్డు లేక చదువుకోడానికి గ్రామస్తులు 79 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాగే సిర్గాపూర్ లొంక తండా కు బ్రిడ్జ్ సౌకర్యం లేక వాగుల వంకలో నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందిపాండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తండా కు స్వతంత్రం వచ్చిన నాటి నుండి మట్టి వంతెన వేస్తున్నారు తప్ప బిడ్జి వేయకపోవడంతో భారీ వర్షాలకు వంతెన కొట్టుకపోవడం దీంతో తాండవాసులు మరియు షార్ట్ కట్ కల్వేర్ పిట్లం వెళ్లే ప్రధాన రహదారి అయినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదని అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల లో కొన్ని గ్రామాలకు అసౌకర్యంతమైన రహదారులు ఉండడంతో ఇతర పనుల కోసం చదువుల కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు ఎప్పటికప్పుడు అధికారులు సందర్శిస్తూ ప్రభుత్వం తీసుకెళ్లి ఇట్టి సమస్యలు పరిష్కారం అయ్యోవిధంగా చూడగలరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్సిరాం సిపిఎం నాయకులు విజయ్ వివిధ గ్రామస్తులు అశోక్ వాసు ,రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్ హారతి మాట్లాడుతూ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 42 కోట్లు సాంక్షన్ చేసిందని సబ్ కలెక్టర్ గారు చెప్పుకొచ్చారు దీంతో కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని సబ్ కలెక్టర్ గారు విన్నవించడం జరిగింది త్వరలో కాంట్రాక్టర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# తాత్కాలిక ఉద్యోగి సంబారి హరీష్ కుటుంబాన్ని ఆదుకోని న్యాయం చేయాలని డి ఈ కి వినతి



**మెట్ పల్లి, ఆగస్టు 28- రిపబ్లిక్ న్యూస్.**
మెట్పల్లి విద్యుత్ కార్యాలయంలో డి ఈ కి మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురైన తాత్కాలిక ఉద్యోగి సంబారి హరీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన భార్యకు ఉద్యోగం ఇప్పించాలని బాధితుడు హరీష్ తల్లిదండ్రులు సాంబరి చంద్రశేఖర్ భులక్ష్మి దంపతులు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ రోజువారి కూలీలు చేసుకుంటున్న మాకు కుమారుడు సాంబరి హరిష్ తాత్కాలిక ఉద్యోగిగా పనులు చేస్తు జీవిస్తున్నాము మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో హరీష్ (31) కు కరెంట్ షాక్ తగలడంతో కుటుంబం రోడ్డున పడ్డదని,విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ మెట్ పల్లి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తమను తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం విధ్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో మెట్ పల్లి పటణనికీ చెందిన హరీష్ విధ్యుత్ సహాయక తాత్కాలిక ఉద్యోగి(అన్మాన్ గా) ఐదు సంవత్సరాలుగా విదులు నిర్వహిస్తూ జూన్ 12 న బర్దిపుర్ గ్రామంలో విధ్యుత్ అంతరాయం పనులు చేస్తూండగా కరెంట్ షాక్ తగిలి కరెంటు పోల్ పై నుండీ పడి గాయలవ్వడంతో గ్రామస్థులు క్షతగాత్రుని మెట్ పల్లి పటణంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ రేణ అసుపత్రికి తరలించారని .రెండు నెలలు వైద్యం తీసుకున్నాక రెండు కాళ్లు ఆ చేతనంగా మారి మంచానికే పరిమితం అయ్యాడని అన్నారు. విద్యుత్ అధికారులు నామమాత్రంగా సందర్శించి చేతులు దులుపుకున్నారని అన్నారు.డ్యూటీ టైం అయిపోయిన తర్వాత లైన్మెన్ ప్రాంక్లిన్ విధులకు తీసుకువెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు.విధులు నిర్వహిస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి కింద పడిన నన్ను లైన్మెన్ ప్రాంక్లిన్ పట్టించుకోలేదని హరీష్ అన్నారు. ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారి తనని పరామర్శించలేదని అన్నారు. ప్రస్తుతం తన పరిస్థితి దయనీయంగా ఉందని, భార్య,17 నెలల కూతురు కలదని కుటుంబాన్ని ఆదుకోవాలని భార్యకు ఉద్యోగం ఇప్పించాలని కోరారు.

# మల్లాపూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మల్లాపూర్ - ఆగస్టు 28, రిపబ్లిక్ న్యూస్ :** మల్లాపూర్ గ్రామంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా జరిగింది లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ మెట్పల్లి లైన్స్ క్లబ్ తరఫున కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 250 మంది పాల్గొనడం జరిగిందని 50 మంది వారికి చికిత్స నిమిత్తం కంటి ఆపరేషన్ కొరకు రేకుర్తి హాస్పిటల్ కు లయన్స్ క్లబ్ సొంత ఖర్చులతో పంపించడం జరుగుతుందని ఇది లైన్స్ క్లబ్ పేదల సేవ చేయడం కార్యక్రమమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర రావు మాజీ జెడ్పిటిసి ఏలాల జలపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ వాహిని రావు శ్రీ భారతి విద్యనికేతన్ హై స్కూల్ కంఠం రమేష్ శివ చరణ్ జోగా దిగదీశ్వర్ గ్రామ ప్రజలు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా రక్తదానం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: పవన్ ఆర్మీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
ఆగస్టు 31వ తేదీ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన సందర్భంగా “టీం పవన్ ఆర్మీ” నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారు అని కోరుకుంటున్నాం. ఇట్లుటీం పవన్ ఆర్మీ జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గం.

# వరద ప్రాంతాల పరిశీలన

## రాయికల్ మండల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్





**రాయికల్ రురల్ ఆగష్టు 29 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ భూపతిపూర్ గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు భూపతిపూర్ గ్రామంలోని 6,9,10 వార్డులలో వరద నీరు ఎక్కువగా వచ్చి ఇండ్లకు చేరడంతో ఈరోజు వరద ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఎంపీడీవో చిరంజీవి గారికీ వార్డు ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది తర్వాత 6,9, 10 వార్డులో ఎంపిడిఓ పర్యటించి అక్కడ సమస్యల గురించి తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ మాజీ సర్పంచ్ గుర్రం మహేందర్ గౌడ్ ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ వార్డు ప్రజలు సాగర్ రాజేందర్ అజయ్ శేఖర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతులు కల్పించిన పండిత బాంధవులు ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

## ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



**రాయికల్ రురల్ ఆగష్టు 29( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం భాషా పండితుల అప్ గ్రేడేషన్ అనంతరం మిగిలిపోయిన హిందీ, తెలుగు, ఉర్దూ తదితర భాషా పండితులతో పాటు ఉపాధ్యాయులకు కూడా న్యాయ పరంగా ఎన్ని ఆటంకాలు, సమస్యలు ఉన్నా అధిగమించి స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు కల్పించిన పండిత బాంధవులు ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అదేవిధంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన భాషా పండితులను కూడా అప్గ్రేడ్ చేసి అప్గ్రేడేషన్ ప్రక్రియను సంపూర్ణం చేయాలని కోరారు. గత 20-25 సంవత్సరాల నుండి భాషా పండితుల పదోన్నతుల సమస్యల సాధన ప్రక్రియ లో 2002 నుండి రాయికల్, మల్లాపూర్ మండల శాఖ, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా చేసిన ఎనలేని పోరాటం, ఉద్యమం ఎంతో అనుభూతిని కలిగించిందని స్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.డి అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండె రాజేందర్, చంద సత్యనారాయణ, కటుకం నరేందర్, అన్యారంభట్ల సూర్య నారాయణ, రాజేశం, నేరెళ్ళ శ్రీకాంత్, సురేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 01న రాయికల్ కు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ రాక.





**రాయికల్ రూరల్ ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)**కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెన్షన్లు పెంచుతానని చెప్పి 20 నెలలు గడుస్తున్నాయని అయిన పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ నివసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న పెన్షన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం తెలిపారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ, కో ఇంచార్జి పొడేటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో కిష్టంపేట్, చింతలూర్, వస్తపూర్, కట్కాపూర్ గ్రామంలో వృద్ధులు వికలాంగులతో ఒంటరి మహిళల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం హాజరై మాట్లాడుతూ...
వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు, ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన విజయవంతం చెయ్యడంలో భాగంగా మండల సెప్టెంబర్ 01 న రాయికల్ లో శివాజీ రెడ్డి గార్డెన్లో సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నారని రాయికల్ మండల పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు గోపాల్, చింతలూరు మాజీ సర్పంచ్ గంగనర్సు,దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు రాజు పదవి విరమణ

## ఘనంగా సన్మానించిన పీఆర్టీయు సభ్యులు




**బషీరాబాద్ ఆగష్టు 29 ( ప్రజా రిపబ్లిక్)** ఉపాధ్యాయ వృత్తి పరంగా పదవి విరమణ పొందిన చింత రాజు ఎస్జిటి ఎంపీపీఎస్ కొత్లాపూర్ బషీరాబాద్ మండలం చెందిన ఉపాధ్యయులు ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మరియు పిఆర్టియు బషీరాబాద్ మండల శాఖ తరపున వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఎంఈఓ మరియు పిఆర్టియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో రాజు చేసిన సేవలను కొనియాడుతూ వారి భావి జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి రాములు పి ఆర్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి,రవీందర్, రవికాంత్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, లక్ష్మయ్య, ఖాదీర్ భాష ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవికుమార్, వెంకటేశం అంబ ప్రసాద్, భువనేశ్వర్ రెడ్డి గోవర్ధన్, సుధాకర్,కమల్, దత్తాత్రేయ, రాములు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కవ్వంపెల్లిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపెల్లి రాజేశం ఇటీవల మృతి చెందగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం కరీంనగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మలో పాల్గొని కవ్వంపెల్లి సత్యనారాయణను పరామర్శించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ పట్టణంలో నిర్వహించగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని సత్తయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నడికట్ల సందీప్ తెలుగు భాషను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పదనం, మానవుడు తన భావాలను భాష ద్వారానే ఎదుటి వ్యక్తులకు తెలపడం, తన అవసరాలను తీర్చుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలకు విద్యాబోధన మాతృభాషలోనే చక్కగా అర్థమవుతుందని తెలుగు భాషలోనే నవరసాలను చూడగలమని తెలిపారు. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని తెలుగు భాష యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల కార్యదర్శిని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కార్యదర్శి అలుగు వర్షిణిని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కలిసి, కోరుట్ల నియోజకవర్గంలో పలు నిరుపేద విద్యార్థులకు స్కూల్ సీట్లను కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సంజయ్ తోపాటు కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బీ.ఏస్ లత వున్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం



**రాయికల్ రురల్ ఆగష్టు 29(రిపబ్లిక్ న్యూస్)** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అల్లీ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే 2కె రన్. ఈరోజు హాకీ మాంత్రికుడు ధ్యాంచంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను అల్లీ పూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులోభాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ తో పాటు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ జెండా ఊపి 2కె రన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పి. డి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని శ్రీరాం యూత్, యువజన సంఘాల ఆధ్వర్యంలో బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు 162 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ రామ్మూర్తి పంతులు కృషితో తెలుగు భాషకు వెలుగులు వచ్చాయన్నారు. తెలుగు భాష వికాసానికి గిడుగు రామ్మూర్తి అందించిన సేవలు సదాస్మరణీయమన్నారు. తెలుగు భాషలో గ్రాంథిక వాదానికి స్వస్తి చెప్పి వ్యవహారిక వాదానికి శ్రీకారం చుట్టిన భాషోద్య కారుడన్నారు. గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సామాన్యుల పట్ల మనకు శ్రద్ధ ఉండాలని, పేదవారి ముఖాల్లో వెలుగులు విరజిమ్మాలంటే భాషా సంస్కరణ ఒకటే మార్గమని అయన గట్టిగా విశ్వసించారని అన్నారు. ప్రాథమిక చదువులు మాతృభాషలో చదివితేనే జ్ఞానార్జన ఆలోచన శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థిలో పెంపొందించవచ్చన్నారు. ఆయనను స్ఫూర్తి గా తీసుకుని తెలుగు భాషాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మహేష్ వీరేంద్ర, నీలి శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, నీలి కన్నయ్య, దులూరు శ్రీధర్, ఓలవెని శ్రీనివాస్, గంగాధర్, రమేష్ శ్రీధర్, వినేశ్, శంకర్, నితిన్, ప్రణవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లి లాంటి తెలుగు భాషను మరువకూడదు

## విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ శంకర్ శర్మ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 29 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం హై స్కూల్లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ వ్యావహారిక తెలుగు భాష కోసం ఉద్యమించి, తెలుగును అందరికీ దగ్గర చేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆగష్టు 29 న తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. మన మాతృ భాష తల్లి లాంటిదని, తల్లిని మరువకూడదు, తెలుగు భాషను మరువకూడదని అన్నారు. తెలుగు ఆచార్యులు కలకుంట్ల నితిన్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగు%జ%భాషను కేవలం పండితులే కాకుండా సామాన్య ప్రజలకు కూడా దగ్గరయ్యేలా గిడుగు రామమూర్తి పంతులు కృషి చేశారని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకుంటూనే,తెలుగు భాష మీద కూడా పట్టు సాధించాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష గొప్పతనం గురించి 05,వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి చక్కగా వివరించి అందరి అభినందనలు పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు బోధకులు పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ఆచార్యులు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి సన్నిధిలో కుంకుమ పూజ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో నేతకాని సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోతే సత్యం ఆధ్వర్యంలో సంఘ భవనంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని ప్రతిమ ముందు గణేష్ మండపంలో నేతకాని కులస్తులంతా నియమ నిష్ఠలతో నిత్య పూజలు చేస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజయిన శుక్రవారం గణేష్ మండపం వద్ద నేతకాని సంఘ అధ్యక్షుడు మోతే పద్మ -సత్యం దంపతుల తో పాటు మహిళలంతా దంపతులతో కలిసి అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించి విఘ్నేశ్వరుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాడి సుజాత- రాజేశం, నేతకాని సంఘం నాయకులు దర్శనాల నరేష్, చెరుక మల్లేశం, దర్శనాల తిరుపతి, జైన బానయ్య, మోతే భూమేష్, గోల్లె శంకరయ్య, జాడి భూమలింగం, మోతే పోచయ్య లతోపాటు మహిళలు దర్శనాల రాజా రాణి, చెరుక రజిత, దర్శనాల అంజలి, జైన శంకరమ్మ, చెరుక సుమలత, బండారి రమ్య, మోతే పూజిత, జాడి వినోద లతోపాటు నేతకాని కుల సంఘ నాయకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంకుమ పూజకు తరలివచ్చిన మహిళలు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మంచిర్యాల జిల్లాజిల్లాకేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు మహిళలు తరలి వచ్చారు. అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు అడుగు భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ పట్టణ ఎస్‌బిఐ బ్యాంక్ ఖాతాదారులకు వెంటనే న్యాయం చెయ్యాలి

## - డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** గత 5 రోజుల క్రితం చెన్నూర్ పట్టణంలో గల ఎస్ బి ఐ బ్యాంక్ ఖాతాదారులు బంగారం బ్యాంకులో పెట్టీ లోన్ తీసుకున్న సుమారు 12.61కోట్ల విలువగా సొమ్మును బ్యాంకు సిబ్బంది కాజేశారని, బాధితులకు వెంటనే తగు న్యాయం చెయ్యాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు. ఖాతాదారులు విపరీతమైన భయాందోళన లో ఉన్నారని వారికి ఎస్బిఐ యజమాన్యం మరియు ప్రభుత్వం భరోసానివ్వాలని కోరారు. చెన్నూర్ నియోజకవర్గంలో గెలిచి మంత్రి అయిన వివేక్ వెంకటస్వామి ఎక్కడ ఉన్నారని, వారికి ఇక్కడి ప్రజల బాధలు అవసరం లేదా అని ప్రశ్నించారు. చెన్నూర్ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:/2023/87888



# ఘోర రోడ్డు ప్రమాదం

## హైవే పని చేస్తున్న కార్మికురాలను ఢీ కొట్టిన ప్రైవేట్ అంబులెన్స్

## తునా తునకలై రోడ్డుపై పడి ఉన్న మృతదేహం





**( రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు : 29కాణిపాకం** తిరుపతి... బెంగళూరు ఆరు లైన్ల జాతీయ రహదారిలో కాణిపాకం సమీపంలో తిరువనం పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం హైవే పనులు చేస్తున్న కార్మికురాలు చిగర పల్లెకు చెందిన ప్రమీల (40) మహిళను ఢీకొన్న తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ తునా తునకలై రోడ్డుపై పడి ఉన్న మృతదేహంసంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన ఘటన తీరును పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కాణిపాకం ఎస్సై నరసింహ యాదవ్

# ఒంటికి నిప్పంట్టించుకుని మహిళ ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు ప్రతినిధి 29 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**

జీవితంపై విరక్తితో ఒంటికి నిప్పు అంటించుకుని, మహిళ ఆత్మహత్యకు యత్నించిన ఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో జరిగింది. ఎస్సై నాగేశ్వరరావు, బాధితురాలి కుటుంబీకుల కథనం.. చౌడేపల్లికి చెందిన కృష్ణ భార్య లీలావతి(42) భర్త రెండేళ్ల క్రితం చనిపోవడంతో పెద్ద ఎల్లకుంటకు వెళ్లి ఉంటూ, ఇద్దరు బిడ్డలను పోషించు కుంటోంది. భర్త లేకపోవడం, పిల్లల పోషణ భారంగా మారడంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన లీలావతి నిప్పంటించుకుంది. గ్రామస్తులు గమనించి బాధితురాలని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రిఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు

# దేశభాషలందు తెలుగు లెస్స



**పుంగనూరు ప్రతినిధి 29 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** ప్రతి ఒక్కరు తెలుగుబాషలోని పదాలను , మాటల్లోని తియ్యదనాన్ని గుర్తించాలని హెచ్ఎం మహేష్ నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం గిడుగురామమూర్తి 162వ జయంతిని పురస్కరించుకుని మాతృబాష దినోత్సవాన్ని గూడూరుపల్లె జెడ్పి హైస్కూల్‌లో విద్యార్థులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాతృబాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలుగుబాష విశిష్టతను వివరించారు. విద్యార్థులు తెలుగుబాషను విరివిగా వినియోగించాలని , పరాయి బాషల మోజులో పడి తెలుగుబాషను మరవరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అద్యాపకులు డాక్టర్ కె.సోమరాజ్‌తో పాటు ఉపాధ్యాయులు సురేష్‌రెడ్డి, భారతి, రెడ్డిరాధిక, నిర్మల, విద్యార్థులు, విశ్రాంత తెలుగు పండితులు వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బంధవుడు అజయ్ ప్రసాద్

## ప్రజా సేవలో ముందు ఉన్న నాయకుడు

## బషీరాబాద్ ప్రజల కష్టాలను తీరుస్తున్న ప్రజా సేవకుడు

**బషీరాబాద్. ఆగష్టు 29 ( ప్రజా రిపబ్లిక్ )**



బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రజలకు ఎక్కడ సమస్యలు ఉన్న ముందు ఉంటు పరిష్కారం చేసే నాయకుడు గా గుర్తింపు పొందిన నాయకులు మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయప్రసాద్.. శుక్రవారం మండల కేంద్రంలోనీ 6వ వార్డు లో చాలా రోజులుగా మంచి నీటి సమస్య ఉంది అని తెలిసిన వెంటనే స్పందించి పీఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కొత్త మోటర్ ఇప్పించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనివాసులు ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో నర్సింహా, రియాజ్, షేక్ శభాష్, ఇషాక్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆరోగ్యాని మేలు

## జీవంగి ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయుడు జనార్దన్ కి సన్మానం





**బషీరాబాద్. ఆగష్టు 29 ( ప్రజా రిపబ్లిక్)**ప్రతి రోజు విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం గా చురుకుగా ఉంటారనీ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని రోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యానికి మంచిదని విద్యార్థులు ఆటలలో ఎలాగైతే పాల్గొంటారో విద్యను కూడా ఆడుతూ పాడుతూ నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు జనార్దన్ నీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మొగులప్ప, సురేష్ బాబు, జనార్దన్, వనిత రాణి, శంకరయ్య, వెంకట్ రాములు, సలీమ్, నస్రిన్ బేగం తదితరులు విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం జరుపుకున్న చిత్తూరు జిల్లా రచయితల సంఘం

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 29 (రిపబ్లిక్ న్యూస్ ):**



గిడుగు గారి జయంతి సందర్భంగా ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకున్నట్టు చిత్తూరు జిల్లా రచయితల సంఘం, ప్రధాన కార్యదర్శి ఆర్. సహదేవనాయుడు తెలిపారు, ఈ సందర్భంగా ఆయనా మీడియాతో మాడ్లడుతూ గిడుగు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు సంఘం అధ్యక్షుడు యస్.గిరిధరన్ గారి అధ్యక్షతన జిల్లాపరిషత్ సమావేశ మందిరములో ఉదయం 10:30 గంటలకు అతిధులు, కవులు కలసి గిడుగు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ప్రారంభించరరి.ముఖ్యఅతిథిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు భాషోద్యమ సమితి గౌరవ అధ్యక్షులు, ప్రముఖ ప్రవక్తకులు శ్రీమతి గంగవరం శ్రీదేవి గారు తిరుపతి హాజరై గిడుగు గారి జీవిత విధానాన్ని, నాటి పరిస్థితుల్లో సంస్కృతం, గ్రాంధిక భాషల ప్రభావం వలన సామాజిక స్థితిగతులను గ్రహించి వ్యవహారిక భాష (వాడుక) కోసం, సవర భాషపై అవగాహన కోసం, ఆధునిక భాష కోసం ,తెలుగు మాస పత్రికలు నడిపి తెలుగు వాచకాన్ని వాడుక భాషలోకి తీసుకొచ్చి దాని ఔన్నత్యాన్ని భాషా పరిపూర్ణతను తెలియజేసిన మహనీయుడు వ్యవహారిక భాషా పితామహులు బహుభాషా వేత్త, చరిత్రకారుడు,సంఘసంస్కర్త , తెలుగు భాషోద్యమంచేసిన అపర భాష భగీరథుడు ప్రజల భాషకు చిత్తశుద్ధితో కృషిచేసిన మన తొలి భాషా విజ్ఞాన గని మన గిడుగు గారని తెలిపిరి,ఆత్మీయ అతిథి ప్రముఖరచయిత్రి శ్రీమతికుప్పం రెడ్డెమ్మ మెమోరియల్ ట్రస్టుల వ్యవస్థాపకులు డాక్టర్.కె. రామలక్ష్మి గారు మాట్లాడుతూ తెలుగు భాష విశిష్టతను ఔన్నత్యాన్ని గురించి తెలియజేసిరి ఏ భాషకు లేని విశిష్టత మన తెలుగు భాషకు అష్టావధానం ,పద్యాల ప్రక్రియలు విరివిగా ఉన్నాయని ఇతర భాషలు వారు సైతం మన భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్, తెలుగు భాష పూదోటల పరిమళాలని, దేశభాషలందు తెలుగు లెస్స అని మెచ్చుకున్నారు. కావున నేటి విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం మన తెలుగు భాషను పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపిరి.ప్రధాన కార్యదర్శి సహదేవ నాయుడు మాట్లాడుతూ ఆదిమానవుని కాలములో భావాలను సైగల ద్వారా తెలిపేవారు. సైగలు శబ్దాల ద్వారా తెలియజేయడం ప్రారంభించి ఈ శబ్దాలను సైగలను భావితరాలకు అందించడానికి రాత రూపమే అక్షర రూపముగా రూపాంతరం చెందిందని, అక్షరం అంటే బావ సహిత లిఖిత రూపం, జ్ఞానం అంటే ఒక ప్రత్యేక విషయానికి సంబంధించిన అమూలాగ్ర అవగాహన అని మనము గ్రహించాలి.అలా భాష పుట్టుకకు కారణమైనదని తెలియజేస్తూ నేటి విద్యార్థులు తెలుగు భాష పైన పట్టు సాధించాలంటే పద్యాలాపన ముఖ్య ప్రక్రియ అని ఉపాధ్యాయులకు,సబికులకు, విద్యార్థులకు తెలిపిరి.

తెలుగు భాషా సమ్మేళనంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి కవులు, కళాకారులు పాల్గొని తమ కవితలు, గేయాల ద్వారా తెలుగు భాషా విశిష్టతను, ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని గురించి తెలిపిరి.

భాషా సమ్మేళనంలో ఆనంద నాయుడు, మిట్టా లక్ష్మి, పత్తిపాటి రమేష్ నాయుడు, పాడి రమేష్ బాబు, కలకత్త రెడ్డెప్ప,గుడివాడ అన్నయ్య నాయుడు, శ్రీరంజని, సోమశేఖర్, గోవిందరాజ, వీరభద్ర గౌడు, కన్నయ్య నాయుడు, పాపయ్య, హసీనా బేగం, నాగభూషణమ్మ, చంద్రశేఖరయ్య, కృష్ణవేణి నాగరాజు పాల్గొన్నారు సభలో ప్రముఖ రచయితలు సంగం ఉపాధ్యక్షురాలు అరుణ కుమారి, హరి నాయుడు, భాస్కర్ రెడ్డి, మునుస్వామి, అనంత్ కుమార్, పద్మనాభ పిళ్లై సంఘం ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరైరి.వారం క్రితం రచయితల సంఘం ద్వారా చిత్తూరు పట్టణ మరియు గ్రామీణ మండలాలలోని ప్రభుత్వ, కార్పొరేషన్ మరియు ప్రైవేటు పాఠశాలలతో కలిపి 20పాఠశాలల్లో పద్యాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పాఠశాలల స్థాయిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ఈ తెలుగు భాషా దినోత్సవం లో రచయితల సంఘం ద్వారా ప్రశంసా పత్రాలు, బహుమతులు మరియు శతక పద్యాల పుస్తకాలనుబహుకరించడం జరిగినది. విద్యార్థులను అభినందనించడం జరిగినది

20 పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తెలుగు భాష దినోత్సవ వేడుకలను విజయవంతం చేసారూ.

# 30న మున్సిపల్ సమావేశం



**పుంగనూరు ప్రతినిధి 29 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**

పుంగనూరు మున్సిపాలిటి సాధారణ సమావేశం శనివారం సాయంత్రం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సభ్యులు, అన్నిశాఖల అధికారులు తప్పక సమావేశానికి హాజరుకావలెనని ఆయన కోరారు.

# రూ.15 లక్షల వరకు రుణాలు

## : సింగల్ విండో అధ్యక్షులు పగడాల రమణ




**పుంగనూరు ప్రతినిధి 29 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**

పుంగనూరు పట్టణంలోని సింగిల్‌విండో ద్వారా రైతులకు విరివిగా రూ.15 లక్షల వరకు లోన్లు విడుదల చేస్తామని విండో చైర్మన్ రమణ తెలిపారు. శుక్రవారం డిసిసి బ్యాంకు ఛీఫ్ మేనేజర్ రాధారాణి ఆధ్వర్యంలో రైతులు, ఖాతాదారులతో సమావేశాన్ని నిర్వహించారు. అలాగే పిఎం సూర్యఘర్ పథకం క్రింద రూ.2 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు 12 శాతం వడ్డితో రుణాలు ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

# శాంతిపురం లో వినాయక చవితి ఉత్సవాలలో గొప్పగారక్తదాన శిబిరం





**శాంతిపురం ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)** శాంతిపురం మండలం శాంతిపురం నందు శివాలయం వీధిలో యువత వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఎన్నడూ లేని విధంగా వి కోట ప్రభుత్వ ఆస్పటల్ వారిచే రక్తదాన శిబిరంను నిర్వహించారు భారత దేశంలో రోజుకు 12,000 మంది రక్తం దొరకక చనిపోతున్నారని ఇక్కడ యువత లిఒక రక్తపు బొట్టు ఒక ప్రాణం లిలిలిఅన్న నినాదంతో ముందుకొచ్చి యువత రక్తం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శ్రీ విశ్వనాథ నాయుడు గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అక్కడి యువత ను గొప్పగా కొనియాడారు ఇలాంటి కార్యక్రమంను ఆదర్శంగా తీసుకొని అన్నిచోట్ల ఇదే విధంగా రక్తం దానం చేయగలిగితే ఎంతోమంది ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలియజేశారు ఇలాంటి గొప్ప కార్యక్రమం చేసిన శివాలయం వీధి యువతను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘ బ్యాంక్ చైర్మన్ గోపాల్ గారు ఆర్ఎస్ నాగరాజు గారు ఈడుగ రమేష్ గారు శ్రీనివాసులు రెడ్డి .బాలకృష్ణ వైద్య బృందం సుబ్రహ్మణ్యం. కోకిల మొదలగువారు పాలవడం జరిగింది

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పేదలకు త్వరగా అందించే విధంగా చూడాలి

## కలెక్టర్‌ని కోరిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30రిపబ్లిక్ న్యూస్**



శంకరంపేట్(అ)మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల చెక్కుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్న లబ్ధిదారులకు దాదాపు సంవత్సరంన్నర నుండి ఎమ్మెల్యే సంతకం పెట్టకుండా పెండింగ్ లో ఉన్నందున నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి నేడు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు పార్టీ భేదాలు చూడకుండా అందరికీ కళ్యాణ లక్ష్మి లు ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు.మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి తొందర్లో వచ్చేలా చర్య తీసుకుంటామని చెప్పారు.. వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైఫ్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ దత్తు, సీరియల్ నాయకులు సుభాష్, మాడిశెట్టిపల్లి సర్పంచ్ అశోక్, నాందేడ్ దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఇసుజు ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం మరియు అంబులెన్సు వాహనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30రిపబ్లిక్ న్యూస్**






నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ కార్యాలయం ఎదుట ఈరోజు నూతన ఇసుజు ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం మరియు అంబులెన్సు వాహనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు మరియు రైతులకు తెలియజేయునది ఏమనగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు మరియు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక రెస్క్యూటీమ్ నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగింది కావున నియోజకవర్గంలో ఎక్కడైనా వర్షాల వలన ప్రజల ఇబ్బందులు ఎదురైతే అలాగే ఎక్కడైనా చెరువుల యొక్క వంతెనను తెగి ప్రజలకు ఇబ్బంది ఉండదులు ఎదురైతే ఎక్కడికైనా ప్రయాణించే సమయంలో అకస్మాత్తుగా ప్రమాదానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్: 101 మరియు ఫైర్ ఆఫీసర్ కార్యాలయం మొబైల్ నెంబర్ లి1)8712699392, 2)8712699393లి నెంబర్లను సంప్రదించి ఫైర్ ఆఫీసర్ యొక్క సేవలను మరియు ప్రభుత్వ సేవలను ఉపయోగించాల్సిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఫైర్ ఆఫీసర్ బృందం మరియు ప్రత్యేక రెస్క్యూ టీం సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి రాజు నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# పల్లె కుటుంబానికి వన్నెతెచ్చిన

# కీ.శే పల్లె ఉమాదేవి

## పల్లె ఉమా ఘాట్ లో నేడు అశ్రునివాళి -తరలిరానున్న ' పల్లె ' అభిమానులు






**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):**
పల్లె కుటుంబంలో పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమాదేవి ఆ కుటుంబానికి వన్నె తెచ్చింది.
సామాన్య గృహిణిగా తన జీవితాన్ని ప్రారంభించిన ఆమె శ్రీ బాలాజీ విద్యా సంస్థలను స్థాపించింది. శ్రీ బాలాజీ విద్యాసంస్థల నిర్మాణం పునాదిరాయి నుంచి ఆమె పర్యవేక్షణలో బిల్డింగ్ నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో దృఢంగా నిర్మించేందుకు ఆమె ఎంతో చొరవ చూపారు. విద్యా సంస్థలను స్థాపించడమేకాక ఆ విద్యా సంస్థలను వివిధ ప్రాంతాలకు విస్తరించేదుకు ఆమె కృషి చేశారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు దాదాపుగా 30కి పైగా ప్రముఖ విద్యాసంస్థలు డిగ్రీ, బి.ఇడి, డి.ఇడి,పిజి, పిటిసి మరియు ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల వంటి ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తుంది. పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణిగా విద్యా సంస్థల అధినేతగా ప్రజల మనిషిగా రాజకీయ రంగంగా సంఘ సేవకురాలుగా ఎన్నో సేవలందించి ఆదర్శ గృహిణిగా గొప్ప దార్శని కురాలుగా వేలమంది విద్యార్థులకు విద్య అవకాశం కల్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలోని పల్లెవాండ్లపల్లి పల్లె రఘునాథ్ రెడ్డి స్వగ్రామం. ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన ఆయన ఎం.ఎస్.సి, ఎం.ఫిల్, పి హెచ్.డి చేసి అనంతపురంలోని ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో దాశబ్ద కాలం పాటు కెమిస్ట్రీ లెక్చరర్ గా పనిచేశారు. బోధన అనుభవం కలిగిన వ్యక్తిగా ఆయన గ్రామీణ యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు 1991లో శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను ప్రారంభించడానికి ప్రేరణఇచ్చింది. విద్యావేత్తగా విజయవంతమైన ప్రస్థాన్నాన్ని మొదలుపెట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. తక్కువ సమయంలోనే
శ్రీ బాలాజీ విద్యాసంస్థ సొసైటీ కళాశాలల నుండి
తక్కువ సమయంలోనే జిల్లాలోని విద్యావంతులైన యువతకు అనేక రంగాలలో విద్యా ఉపాధి అవకాశాలను అందించారు. అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని " పుట్టపర్తి" నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రతి రంగాలకు కృషిచేసిన ఆయన ప్రజాదరణ పొందాడు.
2014 నుంచి 2017 మధ్యకాలంలో ఐటి,ఐ మరియు పీఆర్, ఎన్ ఆర్ ఐ సాధికారత మరియు సంబంధాలు, తెలుగు భాష మరియు సంస్కృతి, మైనారిటీ సంక్షేమం మరియు సాధికారత, ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారు. ఏపీ ప్రభుత్వం ఆయనను ప్రభుత్వ చీఫ్ విప్ గా కూడానియమించింది. సమాజానికి సేవ చేసే నైతిక స్ఫూర్తి గల ఏకైక రాజకీయ నాయకుడు పల్లె రఘునాథ్ రెడ్డి. పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ.శే పల్లె ఉమాదేవి కదిరి అనంతమ్మ కదిరి రామిరెడ్డి పుణ్యదంపతుల 4వ సంతానం. పల్లె రఘునాథ్ రెడ్డి కీ.శే పల్లె ఉమాదేవికి ఏకైక సంతానం.ముద్దుల తనయుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్. ఆయన శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్, కోడలు పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి శాసనసభ్యురాలు, మనవడు, మనవరాలు వియాన, వన్స తదితరులు. పల్లె రఘునాథ్ రెడ్డి గొప్ప నాయకుడు, నిగర్వి, మృదుస్వభావి అయిన పల్లె రఘునాథ్ రెడ్డి గారి సతీమణి పల్లె ఉమాదేవి అనారోగ్యానికి గురైంది.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడిన సందర్భంలో ఆమెను హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చేర్చారు. కొద్ది రోజులుగా చికిత్స పొందిన ఆమె 2018 ఆగస్టు 30న తుది శ్వాస విడిచారు. ఆమె మరణాన్ని పల్లె కుటుంబం ఇప్పటికి తట్టుకోలేకపోతున్నారు. క్యాన్సర్ రూపంలో ఆమెను ప్రజల మధ్య నుంచి విధి దూరం చేసింది.ఎన్నో వేల కుటుంబాలు ఆ మానవతా మూర్తి మరణాన్ని గుర్తుచేసుకుంటున్నారు.పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న స్ఫూర్తిదాత నేడు పల్లె ఉమాదేవి 7వ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఉమ్మడి అనంతపురం ప్రతి ఒక్కరూ ఘన నివాళులర్పిస్తున్నారు

# పెండింగ్ అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు

## జిల్లాలో ఇప్పటి వరకు 41,247 వినతులు స్వీకరణ

## పిజిఆర్ఎస్ వినతులు 38,862 పరిష్కారం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ఆగస్టు, 29( రిపబ్లిక్ న్యూస్):-**
పిజిఆర్ఎస్ పెండింగ్ అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు.
శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిజిఆర్ఎస్ అర్జీలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించడంతోపాటు అర్జీదారుడు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సిబ్బందికి సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 41,247 వినతులను స్వీకరించగా, అందులో 38,862 వినతులను



పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన అర్జీలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది. కాగా ప్రజా వినతులకు సరైన సమాధానాలు ఇవ్వని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న 230 మంది అధికారులకు మెమోలు జారీ చేసి 1405 వినతులను వారిపై అధికారులు రీ ఓపెన్ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ నందు ప్రజా వినతులను ఏ విధంగా పరిష్కరిస్తున్నారని స్వయంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఫోన్ ద్వారా కొంతమంది అర్జీదారులతో మాట్లాడి వారి సమస్య పరిష్కారం అయిందా లేదా అర్జీదారుడు సంతృప్తి చెందారా లేదా అని వారి నుండి అభిప్రాయాలను సేకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని సంబంధిత అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు.
ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈత పోటీలలో పథకాల వేట..

## రాణిస్తున్న మెడికల్ కళాశాల విద్యార్థిని

## అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 29, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణానికి చెందిన క్రీడాకారిణి ఈత లో
సత్తా చాటుతోంది. వరుస పథకాలు గెలుస్తోంది.
అనంతపురం జిల్లాలో క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారు. తమదైన శైలిలో ఆటలు ఆడుతూ అద్భుతంగా తమలోని ప్రతిభను కనబరుస్తూ పతకాల పంట పండిస్తున్నారు. పట్టణానికి చెందిన రూక్షణ
జాతీయస్థాయి ఈత పోటీలకు సెలెక్ట్ కాగా
ఆటలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఈత కాంపిటీషన్ లో అద్భుతంగా రాణిస్తూవిజయాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా
ఈత పోటీలలో జాతీయస్థాయి పతకాలను అనాటమీ పి.జి. డాక్టర్ రూక్షణ సాధించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా ఆమెను అభినందించారు. జాతీయస్థాయిలో పాండిచ్చేరిలోని జిప్మర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యాలయంలో స్పందన్ 2025 పేరుతో మెడికోలకు ఈత పోటీలు



నిర్వహించారు. అనంత వైద్య కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని ఈనెల 25,26 వ తేదీలలో జరిగిన ఆటల పోటీలలో భాగంగా ఈత పోటీలలో పాల్గొనింది. అనంతరం ఈత పోటీల 50 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో రజత పతకాలతో మెరిసింది. 100 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో కాంస్య పతకాలను జాతీయ స్థాయిలో సొంతం చేసుకుంది. ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా తన చాంబర్ లో ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ రూక్షణ అనంత కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం గర్వకారణమన్నారు. చదువులు, పరిశోధనలతోపాటు, క్రీడలు, సామాజిక సేవలలో వైద్య విద్యార్థులు రాణించడం ఎంతో శుభపరిణామమని తెలిపారు.మరిన్ని పతకాలను ఆమె తీసుకురాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ ఎస్ అహ్మద్ పీర్, డాక్టర్ వాల్మీకి పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షహజీర్, ట్యూటర్ లు పునర్జీవన్ కుమార్, ఓతూరు భాను,అనాటమీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొని రూక్షణ ను అభినందించారు.

# నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులు

## - గ్రామాలలో లంబోదరునికి వీడ్కోలు

## - కరెంటు నవీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నందికొట్కూరు, ఆగస్టు,29(రిపబ్లిక్ న్యూస్):**
నందికొట్కూరు - మండల పరిధిలోని వడ్డేమాన్, అల్లూరు బ్రాహ్మణ కొట్టుకూరు, కోనేటమ్మ పల్లె, కోళ్ల బావాపురం ,దామగట్ల, మల్యాల తదితర గ్రామాలలో వినాయకుడిని పురవీధుల గుండా ఊరేగిస్తూ అంగరంగ వైభవంగా యువకుల ఉత్సాహం కేరింతలతో బాజా భజంత్రీలు ,డ్రమ్స్ వాయిస్తూ హంగామా తో లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయకుడికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. వడ్డేమాన్ గ్రామంలో వాల్మీకి యూత్ నాయకుడు కరెంట్ నవీన్ ఆధ్వర్యంలో గ్రామంలో మూడు రోజులపాటు అల్పాహారంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామీణ ప్రాంతాలలో బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్సై తిరుపాల్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# జాతీయ క్రీడా దినోత్సవం

- కే.ఎన్.ఎం. పురపాలక పాఠశాలకు క్రీడా పరికరాల పంపిణీ
- లయన్స్ క్లబ్ యూత్ బ్యాచ్ సౌజన్యంతో
- విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలి: డాక్టర్ రవి కృష్ణ



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కేఎన్ఎం పాఠశాలకు క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం హాకీ మాంత్రికుడు పద్మభూషణ్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో నిర్వహించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యాలను తల్లిదండ్రులను కోరారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక వికాసం కలుగుతుందని, ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుందని అన్నారు. ధ్యాన్ చంద్ జీవిత విశేషాలు వివరించారు. ఈ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ యూత్ బ్యాచ్ సౌజన్యంతో 15 వేల రూపాయల విలువ చేసే క్రీడా పరికరాలు పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, కోశాధికారి అమిదేల జనార్ధన్,సుజిత్, రాజ్ పవన్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

. రేవణ సిద్ధాంతి, డాక్టర్ కిషోర్,రామ సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి లకు లయన్స్ క్లబ్ తెలుగు భాషా దినోత్సవ పురస్కారాల ప్రదానం

. తెలుగు భాషా వికాసానికి అందరూ కృషి చేయాలి: డాక్టర్ సహదేవుడు.

. తెలుగు భాష ఔన్నత్యం గొప్పది: డాక్టర్ రవి కృష్ణ



తెలుగు భాష దినోత్సవ పురస్కార గ్రహీతలతో నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు.

**నంద్యాల ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు సౌజన్యంతో లయన్స్ క్లబ్ తెలుగు భాషా దినోత్సవ పురస్కారాలను అందజేశారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న డాక్టర్ సహదేవుడు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు తెలుగు వ్యావహారిక భాషను ప్రోత్సహించారని, సవరలకు వారి భాషకు లిపిని రూపొందించిన మహనీయుడని కొనియాడారు. పురపాలక పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేసిన రేవణ సిద్ధాంతి, కవి డాక్టర్ కురుమేటి కిషోర్, పురపాలక పాఠశాల తెలుగు అధ్యాపకులు రామసుబ్బారెడ్డి,ప్రభాకర్ రెడ్డి లను శాలువా, పూలమాల, పురస్కార జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలు ఆలాపించిన తెలుగు భాష ఔన్నత్యం గేయాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్,ఉపాధ్యక్షులు కూర మురళీకృష్ణ ప్రసాద్, పోసిన సుబ్బారావు, కోశాధికారి అమిదేల జనార్ధన్,యువజన విభాగ సభ్యులు సుజిత్ రాఘవ, రాజ్ పవన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన
# నాయకులు నందమూరి హరికృష్ణ




**ఎన్టీఆర్ జిల్లా (గొల్లపూడి) ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయనను ఘనంగా స్మరించుకున్నారు. గొల్లపూడిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరికృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, నందమూరి హరికృష్ణ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేతగా గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు, పార్టీ కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. హరికృష్ణ ఒక గొప్ప రాజకీయ నాయకుడిగా, సినీ నటుడిగా మాత్రమే కాకుండా, నిజాయితీ, పట్టుదల కలిగిన మనిషిగా ప్రతీ ఒక్కరికి ఆదర్శం గా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమాను లు పాల్గొని హరికృష్ణ సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కార్యక్రమంముగిసింది.

## జగ్గయ్యపేట షాదీ ఖానా కమిటీ నియామకం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణ షాదీ ఖానా నిర్వహణ కోసం ఒక కొత్త కమిటీని నియమించినట్లు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సిఫార్సు వలన ఈ కమిటీని ఈ రోజు నియమించడం జరిగింది.ఈ నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా కొత్త కమిటీ సభ్యులకుఅందజేయడం జరిగింది. కొత్తగా నియమించ బడిన కమిటీ సభ్యులు ఈ కింది విధంగా ఉన్నారు:చైర్మన్: సయ్యద్ షాబుద్దీన్సభ్యులు: షేక్ జాన్



సైదా, షేక్ గౌస్ యా భీ, షేక్ ఖాసిం, షేక్ జానీ, ఎమ్మెల్యే సిఫార్సు మేరకు ఈ కమిటీ అమల్లోకి వస్తున్నందుకు స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కమిటీ షాదీ ఖానా యొక్క మెరుగైన నిర్వహన సేవలకు దోహదపడు తుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు సయ్యద్ అన్వర్, షేక్ మదర్ సాహెబ్, షేక్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో నేటి నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
ఇక నుంచి ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనం సాంప్రదాయ దుస్తుల్లో మాత్రమే దర్శనాలకు రావాలని నిబంధన. అమ్మవారి ఆలయ ఆవరణలో సెల్ఫోన్ వాడకంపై నిషేధం. భక్తులు, ఉద్యోగులందరికీ సాంప్రదాయ దుస్తులు తప్పనిసరి అని ఆదేశాలు. కీలక ఆదేశాలు జారీ చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖా.



## వినాయకుని మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం నాడు ఎస్ అమరవరం గ్రామంలో వినాయక చవితి పందిరిని సందర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమినేతలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొనిచిన కునికిన పాడు గ్రామంలో వినాయక చవితి పందిరిని సందర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమినేతలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకల్లు ZPHS స్కూల్లో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని, అవి శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక చురుకుదనం, క్రమ శిక్షణ, బృంద స్ఫూర్తిని పెంపొం దిస్తాయని" అన్నారు. యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి



కనబరిచి, రాష్ట్రం దేశానికి కీర్తి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం క్రీడా రంగా నికి మరిన్ని ప్రోత్సాహక పథకా లను అందిస్తూ, గ్రామీణ స్థాయి క్రీడాకారులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అనువైన వాతావరణం కల్పిస్తుందని తెలిపారు. అదే విధంగా గ్రామ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రతిభావం తులను వెలికితీసి, వారికి ఉన్న అవకాశాలను మరింత విస్తృతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# ప్రజా దర్బార్ - ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కాకాని నగర్లోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బారును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, నందిగామ మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సంబం ధిత అధికారులూ పాల్గొన్నారు.
ప్రజలు నేరుగా తమ వినతులు, సమస్యలు, అభ్యర్థనలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకి తెలియజేసి పరిష్కారం కోరగా, వెంటనే స్పందించిన తంగిరాల సౌమ్య ప్రతి సమస్యనుతక్షణమే నమోదు చేయించి, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను వాయిదా వేయకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రజల



వద్దకే పాలన చేరేలా చూడడమేనని, ఇకపై ప్రజలు ఎటువంటి సమస్యలతో ఇబ్బంది పడకుండా ప్రజా దర్బారుల ద్వారా పరిష్కారం అందజేస్తా మని హామీ ఇచ్చారు. ప్రజల అంచనాలను నెరవేర్చడంలో తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.



ప్రజా దర్బారులో స్థానికులు తమ గృహ, విద్యుత్, రోడ్లు, పెన్షన్లు, వైద్య సేవలు వంటి వివిధ సమస్యలను వివరించారు. వాటిపై స్పందించిన అధికారులకు ఎమ్మెల్యే సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
నందిగామ ప్రజలు తమ సమస్యలు నేరుగా వినిపించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడాన్ని హర్షించారు.

# లక్ష్మయ్య వాగు ఉధృతిని పర్యవేక్షించిన ఎమ్మెల్యే సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన లక్ష్మయ్య వాగు ఉధృతిగా ప్రవహించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. వాగు ఉధృతి కారణంగా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సమగ్రంగా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో నీటి నిల్వల వలన జ్వరాలు, అంటువ్యాధులు వ్యాపించకుండా తక్షణమే శుభ్రతా చర్యలు చేపట్టాలని, గ్రామంలో ఆరోగ్య సిబ్బందిని మరింతగా వినియోగించుకోవా లని అధికారులకు సూచిం



చారు. ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య మరలా తన కర్తవ్య నిబద్ధతను



చాటుకున్నా రు. కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు కూటమినేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలను రూపొందించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకంలో భాగంగా నిర్దేశించిన కార్యా చరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాన్ని హేతు బద్దీకరించి కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్




కేంద్రంలో విలీనం చేయాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1792 పోలింగ్కేంద్రాలు ఉన్నాయని వీటిలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. అదనంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత ప్రతిపాదనలను రూపొందించామన్నారు. వీటితో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లాలో మొత్తం పోలింగ్కేంద్రాల సంఖ్య 1921 కి చేరిందన్నారు. జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనర సింహం రాజకీయ పార్టీల ప్రతి నిధులకు సూచించారు. పార్టీ లకు అందజేసే ఓటర్ల జాబితా లో సెర్చ్ అప్షన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఓటర్లను (డెత్ డేటా) ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయాలని ఇందుకు రిజిస్ట్రార్ ఆఫ్ డెత్ రికార్డ్సనుండి డేటాను పొంది అప్డేట్ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), కె. పరమేశ్వర రావు (ఎఎపి), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్సీపీ), జె. శ్రీనివాస్ (జనసేన), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి ఎ.ఎస్.ఆర్. గోపాలరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# శాంతి, కరుణ, సోదరభావం ఇదే శాశ్వత సందేశం

**- ఐక్యతా మార్గంలో మూడు దళాలు - మూడు దేశాల బౌద్ధ ధర్మ యాత్ర - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
బుద్ధుని బోధనలు శాంతి, కరుణ, సోదరభావానికి ప్రతీకలని, ఈ గొప్ప సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, దక్షిణాసియా అంతటా సాంస్కృతిక, వారసత్వ పర్యాటకాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఐక్యతా మార్గంలో సాగుతున్న ట్రై సర్వీసెస్ లార్డ్ బుద్ధా సర్క్యూట్ మోటారు సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం విజయవాడలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం వద్ద కలెక్టర్ లక్ష్మీశ లార్డ్ బుద్ధా సర్క్యూట్ మోటారు సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. బుద్ధుని బోధనల ఆధ్యాత్మికత, చారిత్రక, సాంస్కృతిక, ఐక్యతా వారసత్వ పరిమళాల విస్తృత వ్యాప్తికి. సద్భావన, సహకారం పెంపొందించేందుకు నేపాల్, భారత్, శ్రీలంకలోని ముఖ్యమైన బౌద్ధ ప్రదేశాలను కవర్ చేసే లక్ష్యంతో ఈ యాత్ర విజయవం తంగా ముందుకు సాగుతోంది. దేశ త్రివిధ దళాల అధికారులు, యువ



ప్రతినిధులుపాల్గొంటున్న ఈ యాత్ర శుక్రవారం విజయవాడకు చేరుకోగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి స్వాగతం పలికి, అభినందనలు తెలియజేసిన అనంతరం జెండా ఊపి యాత్రను తిరిగి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సమగ్రత, లౌకికత్వం, ఐక్యతను చాటి చెప్పేందుకు ముఖ్యమైన బౌద్ధ చారిత్రక ప్రదేశాలను కవర్ చేస్తూ ఈ ధర్మ యాత్ర సాగుతోందని. ఈ విశిష్ట యాత్రకు ఆతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ బౌద్ధ ప్రదేశాల విశిష్టతను చాటిచెప్పేం దుకు ఈ యాత్ర దోహదం చేస్తుందన్నారు. ఈ మోటారు సైకిల్ యాత్రకు బిమ్స్టెక్ సెక్రటేరియట్, నలంద యూని వర్సిటీ, ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తదితరాలు మద్దతు అందిస్తున్నాయి. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాహుల్ లక్ష్మణ్ పాటిల్, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, సాంస్కృతిక శాఖ అధికారి సుమన్, ఘంటసాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల నాట్యాచార్యుడు అజయ్ కుమార్, గాత్ర అధ్యాపకురాలు త్రివేణి, భరత నాట్యం అధ్యాపకురాలు భాగవతుల సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ ఆఫ్ ఆథరైజెడ్ జర్నలిస్ట్ అసోసియేషన్
# జనరల్ సెక్రెటరీ గా మాగులూరి.రమేష్ నియామకం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్)**
వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి ఆమోదిస్తూ ఈరోజు జర్నలిస్ట్ సమస్యలపై పని చేయాలని కోరుతూ వాజ జర్నలిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గా మాగులూరి రమేష్ ను నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాగులూరి.రమేష్ మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు. డెస్క్ జర్నలిస్టులు (సబ్ ఎడిటర్లు) లతో పాటు వెబ్ మీడియా, లోకల్ కేబుల్ టీవీ, యూట్యూబ్ ఛానళు న్యూస్ ఏజెన్సీలు. యాడ్ ఏజెన్సీలు. జర్నలిజంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ఇతర మీడియాలలో పని చేస్తున్న ప్రతినిధులకు కంటెంట్ రైటర్లు ఫ్రీలాన్స్ జర్నలిస్టులకూ కొత్తగా సభ్యత్వాలు ఇవ్వాలని . నిర్ణయించింది. ఆయా సంస్థల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులతో పాటు అర్హత కలిగిన నాన్ జర్నలిస్టులు కూడా సభ్యత్వాల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. సభ్యత్వం ఎలా పొందాలి? ఐడీ కార్డు ఎలా తీసుకోవాలి? వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (వాజ) లో సభ్యత్వం కోరే వారు ముందుగా సంఘంనీ సంప్రదిం చాల్సినదిగా కోరడం అయినది. ప్రస్తుతం జర్నలిస్ట్ లు ప్రధానం గా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎదురుకుంటున్న ప్రధాన సమస్య అక్రిడేషన్లు మంజూరు లో సమాచార శాఖ వారు ఎన్నో కొత్త జీవోలతో మన జర్నలిస్ట్ అక్రిడేషన్ మంజూరు నిలుపు దల చేసింది. ఇందుకు అనుగు ణంగా జర్నలిస్టుల సమస్యలపై కొత్త విధానాలతో జర్నలిస్టుల తరపున పోరాడుటకు అసోసి యేషన్ నీ స్థాపించడం జరిగింది అని రమేష్ అన్నారు.అనంతరం నూతనంగా సభ్యత్వం పొందిన జిల్లా స్థాయి అధ్యక్షులు గానీ, సభ్యులు గానీ మీమి మండలం లో పని చేస్తున్న రిపోర్టర్స్ కి సభ్యత్వం చేయాలని కోరడం జరిగింది. త్వరలో అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది. సభ్యత్వం కోసం ప్రెస్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్, ఆధార్ కార్డు నీ కింది ఈ ఫోన్ నంబర్ కి అనగా 77802 96358 సెండ్ చేయవలెను. కేంద్ర కార్యాలయానికి చేరిన వెంటనే అక్కడి సిబ్బంది ప్రాథమికంగా పరిశీలించి సంబంధిత రాష్ట్ర నాయకత్వా నికి అదే రోజు పంపిస్తారు. స్థానిక లాంఛనాలు పూర్తయ్యాక ఆదేరోజు గరిష్టంగా 24 గంటల వ్యవధిలో) యూనిక్ క్యూఆర్ కోలో కూడిన బహుళ ప్రయోజ నకరమైన ఐడీ కార్డు జారీ చేయడం జరుగుతుంది. సంబంధిత కార్డు సాఫ్ట్ కాపీని సభ్యులు వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (వాజ)



లో హార్డ్ కాపీ ( ప్రింట్ కార్డు) పోస్ట్ లేదా కొరియర్ సర్వీసు ద్వారా పంపించడం జరుగుతుంది. సంఘం చేపట్టే ఏ సంక్షేమ కార్యక్రమంలో భాగస్వా మ్యం కావడానికైన సభ్యత్వ ఐడీ కార్డు (యూనిక్ ఐడీ నంబర్ తప్పనిసరి అన్నది గుర్తుంచుకోవాలని సూచన సభ్యుల సంక్షేమం, వారి కుటుంబ భవిష్యత్తుపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిన వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (వాజ) కుటుంబ భద్రత'కు ప్రాధాన్యత ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా విపత్తు విధుల్లో' ఫ్రంట్ లైన్ వారియర్స్' లా పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల ఆరోగ్య భద్రత గురించి అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. ఇటు యాజమాన్యాలూ కనీసం పట్టించుకోకపోయినా సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వాజ మాత్రం తన సభ్యుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టిసారిం చింది. వర్కింగ్ ఆఫ్ ఆథరైజ్డ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (వాజ) వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ గుండా రెడ్డి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ అత్యవసర భేటీలో నాయకత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. కావున జర్నలిస్ట్ లు సభ్యత్వం పొందేవారు. ఈ కింది ఫోన్ నంబర్స్ ని సంప్రదించగలరు: 7780296358